ప్రైవేటు ఉద్యోగిలా సూర్యుడు టంచనుగా డ్యూటీకి హాజరవుతున్నాడు. చలి కాలం సరిగా పనిచేయలేదని పై అధికారి చీవాట్లేశాడేమో!...మొహం అంతా ఎర్రగా చేసుకుని నిప్పులు చెరగడానికి వస్తున్నాడు... ఆకాశం ద్వారాలు పెటిళ్ళున తెరచుకుని.

దాంతో మరో రోజు మొదలయింది. నగరంలోని ఫుట్‌పాత్‌పై వున్న ఓ షెడ్డు పంట చేలో పాటయిపోతాడు. ఒకరి కష్టం మరొకరి మనసులో ధ్వనిస్తుంది. ఒకరి ఆనందం మరొకరి ముఖంలో లయిస్తుంది.

అలాంటిది ఇప్పుడు రాముడలా పడుకుంటే చూడలేకపోతోంది. మెల్లగా రాముడి ఛాతీపై చేయి వేసి–

"ఏం, మావా? గుబులుగుండావ్" అంది.

"ఏం లేదే కొంచెం బరువుగా వుందంతే"

అందమైన నగరం

సరికొండ చలపతి

లాంటి ఇంట్లో కూడా.

రాముడికి అదే సమస్య.

తెల్లార్లూ కంటిమీద కునుకు లేని రాముడు తెల్లారకపోతే బావుండనే అనుకుంటున్నాడు. అతని ఇష్టాయిష్టాలతో సంబంధం లేకుండానే 'ఉదయం' అతని ఇంట్లోకి తొంగి చూస్తోంది.

ఇల్లంటే ఇల్లు కాదు.

రాముడికి అది 'లాండ్రి' షాపు.

చెంద్రిక 'తాజ్‌మహల్'.

గట్టిగా ఆరడుగులు కూడా లేని ఆ షెడ్డు వాళ్ళిద్దరికీ జీవనోపాధి, సర్వస్వమూ.

సూర్యుడికన్నా ముందే లేచి పనిలో పడే రాముడింకా లేవకపోవడం చూసి చెంద్రి ఆశ్చర్యపోయింది. అయినా అతన్ని లేపకుండా ఇస్త్రీపెట్టె రాజేసేపనిలో నిమగ్నమయింది.

అరగంట తర్వాత కూడా రాముడు లేచేజాడేం కనిపించలేదు. అతని చుట్టే అటూ, ఇటూ తిరుగుతూ మెలకువతోనే వున్నట్టు గ్రహించింది. మెల్లగా దగ్గరికి చేరి పక్కనే కూర్చుంది. అలా కూర్చున్న చెంద్రికి ఎదురుగా 'తాజ్‌మహల్' పోస్టర్ కనిపించింది.

పెదాల చివర సన్నని నవ్వు తళుక్కున మెరిసింది. అది క్రమంగా సిగ్గుగా మారి బుగ్గలపైకి చేరింది.

ఆ పోస్టరు శంకరం మాస్టారింటి నుండి తను తెచ్చిందే. అది అంటిచ్చేప్పుడు.. "ఏంటే అది?" అని రాముడడిగేడు.

"తాజ్‌మహల్ మావా! రాజుగోరు రాణెమ్మ మీద ప్రేమతో గుర్తుగా కట్టించేట్ట. మాస్టారు కోడలు సెప్పింది. నూసావా, రాజుగోరికి ఎంత ప్రేమో...అందుకే ఇంత అందంగా వుంది" అంది సెంద్రి పోస్టరు షెడ్డు చెక్కలకు అంటిస్తూ.

"నేనూ నీకు కట్టిస్తాలేయే"

"మరోటి వాకెందుకు మావా! ఈ ఇల్లే మన తాజ్‌మహల్" చెంద్రి మొహంలో గొప్ప ఆనందం.

ఆ పోస్టర్‌నే దీక్షగా చూస్తున్న రాముడు "బాగానే వుంది...అయినా నీ నడుం వొంపు అందం తాజ్‌మహల్ కెక్కడొస్తదే" అన్నాడు చెంద్రివైపు తిరిగి.

ఆనందంతో చెంద్రి మనసు సన్నగా వణికింది. ఆమెకు తెల్సు. తన నడుము చూసిన ప్రతిసారి రాముడి గుండె లయ తప్పద్దని.

రాముడి కానుకుని నిలబడి అతని చేయి గట్టిగా పట్టుకుంది.

రాముడిపై ఇష్టం పెరిగినప్పుడల్లా ఆమె అలానే చేస్తుంది. ఆ ఇష్టం రాముడికి చేరిపోతుంది.

'ఒకరి కాలులో ముల్లు దిగితే మరొకరి కంట్లోంచి నీరు రావడమే ప్రేమ' అనుకుంటే వారిద్దరి మధ్య గొప్ప ప్రేమ వుంది. రాముడి ముఖంలో ఆనందం కనిపిస్తే చాలు... తడిసిన పచ్చని పంట చేనులా అయిపోతుంది చెంద్రి మనసు. మూడు పూటలా చెంద్రికి తిండి పెట్టగలిగినపుడు చూడాలి రాముడి ఆనందం.

అంటూ నవ్వాడు.

చెంద్రికి తెల్సు అది నవ్వు కాదని.

రాముడు చాలా అరుదుగా నవ్వుతాడు.

ఆ నవ్వు పెదాల చివర్న మొదలయి మొహమంతా పాకి...కళ్ళలోకి చేరి అక్కడ జిగేల్‌మంటుంది.

అది చెంద్రి అబ్బురంగా, ఇష్టంగా చూసే నవ్వు. ఇప్పటి నవ్వులో కళ లేదు. అసలు నవ్వే లేదు.

అందుకే చెంద్రి దిగాలు పడిపోయింది.

"చెప్ప మావా! ఏటయ్యింది" రెట్టించింది.

రాముడు బదులు చెప్పలేదు. ఎలా చెప్పాలో కూడా తెలియడం లేదు. నాలుగైదు రోజుల క్షోభ కళ్ళలోకి చేరుతోంది. కళ్ళు సముద్రాలవుతున్నాయి.

గరళాన్ని దాచుకోవడానికి అతను శంకరుడు కాదు. ఆమాటకొస్తే అది దాగేదే కాదు. వారి జీవితాల్ని దహించేది.

* * *

"శాలా అన్నేయం సారూ! మా బతుకుల మీద మీరు బళ్ళు తోల్తారా! మా యిండ్లు కూల్చి చెట్లు నాట్తారా? ఆటి కన్నా కదు హీనమైపోయినమా బాబూ? గవర్నమెంటోళ్ళు మీరే అట్టంటే మేమెలా బతకాల? రెక్కాడితే గానీ డొక్కాడని బతుకులుమాయి. ఇప్పడిప్పడే నాలుగేళ్ళు లోపలికి పోతున్నాయి. తమరు దయుంచాలి. ఈ గింత నీడ లేకుండా సేయకండి బాబూ!" ఆక్రోసించేడు రాముడు.

"రాముడూ! నీ పరిస్థితి నాకు తెల్సు. కానీ, నేనేం చేయను చెప్ప. ఇది గవర్నమెంట్ ఆర్డరోయ్. రోడ్లు వెడల్పు చేస్తున్నారు. పైగా నువ్వున్నది గ్రీన్ బెల్ట్ ఏరియాలో... నువ్వు నీ షెడ్డు తీసేయకతప్పదు" అనేసి వెళ్ళిపోయాడు గవర్నమెంట్ ఆఫీసరు.

నిజమే. ఆయనేం చేయలేడు. వ్యవస్థ మూలుగలు పీల్చే యంత్రాంగంలో తుప్పపట్టిన బోల్టు లాంటివాడతను. పై అధికారి చెప్పిన పని నిర్వికారంగా చేయడమే ఆయన విద్యుక్త ధర్మం. న్యాయాన్యాయ, ధర్మాధర్మ విచక్షణాలను దరిచేరనీయకూడదు. పెళ్ళాం, పిల్లలున్న ఏ ఉద్యోగి అయినా దాన్ని బాగా తెల్సిన వాడు కనుకనే కలుక్కుమన్న మనసు నొక్కేసి అల్టిమేటం జారీ చేసి వెళ్ళిపోయాడు.

వేయి తుపాకీ గుళ్ళు ఒక్కసారి సూటిగా దగినట్టు రాముడి హృదయం భగ్గుమంటోంది. స్పృహ తప్పతోంది. మళ్ళీ దాపురించే పాత బతుకు జ్ఞాపకం మగతగా కమ్ముతోంది.

కరువు కాటకాలతో వూరు వల్లకాడయ్యాక నగరం చేరాడు రాముడు. కొండ చిలువలాంటి నగరంలో క్రమంగా జీర్ణమైపోవడమేకాని బతుకు వుండదని తెలియదు అతనికి.

పెళ్ళాన్ని పుట్టింట్లో వదిలి ఇక్కడకు వచ్చిన కొత్తలో రాముడు చాలా పనులు చేశాడు. హోటళ్ళలో కప్పలు కడగడం నుండి బస్తాలు మోయడం వరకు సమస్త వృత్తులూ చవి చూసాడు. అనుభవం మిగిలింది. డబ్బులు మిగల్లేదు. ఒక్కడికే రెండు పూటలా తిండి సరిగా లేని స్థితి. 'ఇక చెంద్రితో కాపురం కలే' అనుకున్నాడు.

వందల రాత్రిళ్ళు నిద్ర లేకుండానే గడిచిపోయాయి. తనలాంటి వాళ్ళే రాత్రిళ్ళు ఫుట్‌పాత్‌పై స్థలం కోసం తన్నుకోవడం చూసి అందమైన నగరం రాత్రంతా దరిద్రాన్నిలా రోడ్లపై ఆరబోస్తుందేమో అనుకునేవాడు. పొద్దటి తళుకులకూ, రాత్రిళ్ళ వేదనకూ పొంతనే వుండేది కాదు. కొద్దికాలంలోనే ఏడేడు జీవితాలకు తగ్గ కష్టాన్ని అనుభవించేననుకున్నాడు.

విసుగెత్తిపోయాడు.

అనుకోకుండా శంకరం మాస్టారు కలవడంతో రాముడి జీవితం ఒక దారిన పడింది. ఆయనదీ రాముడి వూరే. అక్కడ టీచర్‌గా రిటయిరయ్యేక ఇక్కడకొచ్చి కొడుకు దగ్గరే వుంటున్నాడు. ఆయన వుండే కాలనీలో 'లాండ్రి' అవసరాన్ని గమనించి రాముడికి చెప్పేడు. అప్పడప్పడు కొంత చెల్లించే హామీ మీద ఇస్త్రీ పెట్టె కొనడానికి కొంత ఆర్థిక సాయం చేశాడు.

మేస్టారింటికి దగ్గర్లోనే ఫుట్‌పాత్‌పై నాలుగు బస్తా చింపులు కట్టి లాండ్రీ పని మొదలుపెట్టాడు.

మొదట్లో పెద్దగా పనుండేది కాదు. మాస్టారింట్లో బట్టలు వుతికి, ఇస్త్రీ చేసేవాడు. క్రమంగా చుట్టుపక్కల వాళ్ళ ఆదరణ పొందగలిగాడు. కాస్త తిండికి సంపాదించుకోగలిగాడు. రాత్రిపూట బట్టలు మాస్టారింట్లో పడేసి బస్తా చింపులు మాటునే పడుకునేవాడు.

అక్కడ, ఇక్కడా నాలుగు చెక్క ముక్కలు పోగేసి చిన్న షెడ్డులా తయారుచేశాడు సంవత్సరంలో. దాచుకున్న డబ్బుతో పైన రెండు రేకులు వేసుకున్నాడు. దాంతో చిన్న ఇల్లులా తయారయింది.

వూరెళ్ళి చెంద్రిని తీసుకు వచ్చాడు. వారి కాపురం కల నిజమయింది. చెంద్రి కూడా చురుకయింది. తను వూరికే కూర్చోలేదు. మాస్టారింట్లో అంట్లు తోమడం మొదలుపెట్టి ఇప్పడు ఐదారిళ్ళలో పని చేస్తోంది.

చెంద్రి వచ్చాక ఆ షెడ్డు రూపమే మారిపోయింది. ఖాళీ వున్నప్పడల్లా దానిని అలంకరించుకోవడమే ఆమె పని. లోపలా, బయటా ముగ్గులు వెలిశాయి. మాస్టారింట్లో అప్పడప్పడు పేపర్లు తెచ్చి అంటించేది. రంగు రంగుల కాగితాలతో అందంగా తీర్చి దిద్దేది. అది చూసి రాముడు మురిసిపోయేడు. జీవితమే మారిపోయిందని పొంగిపోయేవాడు. ఒక్కసారిగా కష్టకాలమంతా మాయమయిందని ఆనందించేవాడు. కానది కల్లయిపోతోందని తెల్సిపోయింది. ఇక ఈ రోజుతో ఈ కాస్త నీడ కూడా వుండదని తేలిపోయింది.

* * *

వూహల్ని, ఆశల్ని, కష్టాల్ని, ప్రేమని పునాదిగా చేసి తాము రూపొందించుకున్న 'తాజ్‌మహల్' నేల కూలి పోనుందని 'చెంద్రి'కి చెప్పేశాడు.

చెంద్రి కట్రాట అయిపోయింది.

పిడుగులాంటి వార్త తనకి.

అయినా తాను బెదిరిపోతే రాముడింకా చెదిరిపోతాడని ధైర్యం తెచ్చుకుంది.

"పోనీలే మావా! ఇదిపోతే మరోటి చూసుకుందాం. ఇద్దరం కల్సి బతకలేమా? రెక్కలున్నవాళ్ళు మనకేటి బయం" అని ధైర్యం చెప్పింది.

కొన్ని నెలలుగా ఒక్కో చెక్క పోగేసి ప్రాణంలా కట్టుకున్న ఇల్లుపై తమకేమీ అధికారం లేదనీ, అది కొద్ది గంటల్లోనే కూలిపోతోందనే ఆలోచన వారి హృదయాలను ఛిద్రం చేస్తోంది.

రాముడికి తన బతుకు ఎందుకిలా అయిపోతోందో తెలియడం లేదు. "సుఖంగా బతికే హక్కు తనకెందుకు లేదు? అనుకుంటాడు. 'కర్మ' అని సరిపెట్టుకుంటాడు. తను ఎవరి సొమ్ము అప్పనంగా ఆశించలేదు. ఎవరికీ అన్యాయం చేయలేదు. ఎవర్ని దోపిడీ చేయలేదు. కాయకష్టం చేస్తున్నాడు. తన మానాన తాను పనిచేసుకు పోతున్నాడు. అయినా బతకడం కష్టమై పోతోంది. తనకు బతుకు తెరువు చూపించలేని గవర్నమెంటుకు తన ఇల్లు కూల్చే హక్కెక్కడిదని రాముడి గుండె రగిలిపోతుంది.

"ఈ గవుర్నమెంటోన్ని సంపేయాలి" అనుకున్నాడు. అయినా రాముడికి తెల్సు తనా పని చేయలేనని.

తరతరాల పేదరికం తలొంచుకు బతకమనే నేర్పింది. కర్మ సిద్ధాంతం కష్టం భరించమనే చెప్పింది.

అందుకే లోపల సముద్రాలు పోటెత్తుతున్నా నిర్వికారంగా జరుగబోయేదానికి ఎదురు చూస్తున్నారు. సామాన్లన్నీ సర్దుకుని సిద్ధంగా వున్నారు.

బతుకు తెరువు ఇవ్వడానికొచ్చేసరికి తన ఉనికిని తెలియనివ్వని గవుర్నమెంటు కూల్చడానికి మాత్రం టంచనుగా వచ్చింది. ఫుట్‌పాత్ అడ్డాలన్నీ కూలుతున్నాయి. అంతా రోడ్ల మీద పడ్డారు. అందరి కళ్ళనిండా నీళ్ళు. మొహం నిండా దిగులు. టివిసీను తుపాను వెలిశాక కనపడుతున్న బీభత్సంలా వుందక్కడ దృశ్యం.

చెంద్రి తన 'తాజ్‌మహల్' శిథిలాల మధ్య నిలబడింది. అప్పటిదాకా అదిమి పెట్టుకున్న దుఃఖం కట్టలు తెంచుకుంది. గట్టిగా ఏడ్చేసింది. రాముడికి ఏడ్చే శక్తి కూడా లేదు. రెక్కలిరిగిన జటాయువులా వున్నాడు.

ఏ విలువా లేని వారి జీవితం వెలవెలా బోతోంది. ఇక మళ్ళీ జీవిత సమరం మొదలు.

* * *

పగిలిన వారి గుండెల సాక్షిగా, చెదిరిన వారి బతుకుల సాక్షిగా, మిగిలిన వారి తాజ్‌మహల్ శిథిలాల సాక్షిగా...నగరం పచ్చగా, అందంగా ముస్తాబవుతోంది. ○

వచ్చేవారం కథ

వెలుగు ఎక్కడ సోనియా?

-డా॥వి. చంద్రశేఖరరావు